తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
18 మార్చి 2026
పేజీలు : 12
Follow :



# డిజిటల్‌లో జనాభా గణన

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 17 (జనం సాక్షి)
జిల్లా కలెక్టర్ కార్యాలయం అభివృద్ధి సంక్షేమ పథకాలు,మౌలిక వసతులు,ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణన ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం సమావేశ మందిరంలో చార్జి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా,పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తెలిపారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆమె పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణలో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని,ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారున ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రది ంపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవం తంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ కార్యాలయం మిగతా9లో




# రోడ్డు ప్రమాదాలను నివారించండి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో మార్చు 17 జనం సాక్షి
వనపర్తి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి చేపట్టాల్సిన మౌలిక వసతులను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, మున్సిపాలిటీ, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత కమిటి సమావేశంలో కమిటి దృష్టికి వచ్చిన అంశాలు ఇచ్చిన ఆదేశాలు ఎంతవరకు అమలు అయ్యాయో అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారి పై గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రాంతాలు వెల్టూర్ జంక్షన్, మదర్ థెరిసా జంక్షన్, పాలెం బ్రిడ్జి, పెబ్బేర్ బైపాస్ రోడ్డు, విలియంకొండ, రంగాపూర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యల పై ఇచ్చిన సూచనలు ఎంతవరకు పూర్తి చేశారని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. అందుకు వారు సమాధానం ఇస్తూ మిగతా10లో

# కిసాన్ మేళాలో పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి ): జిల్లా వ్యవసాయ శాఖా ఆధ్వర్యంలో 18-03-2026 తేదీన రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు “కిసాన్ మేళా” కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం తునికి లో నిర్వహించబడుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, సమగ్ర కీటక నియంత్రణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాలపై రైతులకు మార్గదర్శనం అందించనున్నారు. అదనంగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , రైతు ఆసక్తి గుంపులు కు సంబంధించిన శిక్షణలు, సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహించబడును అన్నారు.
సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనలు ఏర్పాటు చేయబడును. రైతులు తమ సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారాలు పొందుటకు అవకాశం కల్పించబడును. రైతులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు.



# గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఇబ్బందులు ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి బ్యూరో మార్చ్ 17 జనం సాక్షి
ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరం ఉన్న ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో గ్యాస్ సిలిండర్ సరఫరా మరియు పెండింగ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ రికవరీ అంశాలపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా10లో

# ఆలయాలే లక్ష్యంగా 27 చోట్ల చోరీలు

## దొంగల ముఠా గుట్టురట్టు ...ముగ్గురు దొంగల అరెస్ట్..



రామచంద్రాపురం మార్చి 17 (జనం సాక్షి ): దేవాలయాలనే లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న రామచంద్రాపురం పోలీసులు అరెస్టు చేశారు. అశోక్‌నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఈ నెల 10న జరిగిన చోరీ కేసును వారం రోజుల్లోనే ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.
మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం ..గతంలో నేరాలకు పాల్పడి జైలులో పరిచయమైన మహేందర్, సాయికుమార్. లు బయటకు వచ్చిన తర్వాత మిగతా10లో

## కుక్కల దాడిలో దుడ్డే మృతి



నిజాంపేట: మార్చ్ 17 (జనం సాక్షి) మండలంలోని రాంపూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద మితిమీరిపోతోంది. తాజాగా ఓ రైతుకు చెందిన పశువు (దుడ్డే) పై కుక్కలు దాడి చేసి చంపేశాయి. గ్రామ వీధుల్లో చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే బయపడుతున్నారు. రాత్రి వేళల ద్విచక్ర వాహనదారులపై కుక్కలు విరుచుకుపడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కుక్కలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు తైబజార్ వేలం

### - మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్ మార్చ్ 17( జనం సాక్షి): 18వ తేదీ బుధవారం ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయం యందు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ , పశువుల సంత వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. పాల్గొనదలచిన వారు తై బజార్ వేలంలో పాల్గొనుటకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి, 1,00,000/- (ఒక్క లక్ష రూపాయలు) ధరావత్ , పశువుల సంత వేలంలో పాల్గొనుటకు 50,000/- (యాభై వేల రూపాయలు) ధరావత్ కట్టి తెలిపారు.




## సోమాపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కోహెడ మార్చి 17 (జనంసాక్షి): మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని ఆవ్లెట్ గ్రామం సోమారపల్లిలో 15 లక్షల రూపాయల ఎం పి నిధులతో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత - సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ రాగుల మహేష్, వార్డ్ సభ్యులు జాలిగాం మనీషా -సంపత్, పెరుగు సంజీవ రెడ్డి, నక్క పరమేశ్వర్ రెడ్డి, బీజేపీవైఎం కోహెడ మండల ఉపాధ్యక్షులు జాలిగాం సంపత్,దయ్యాల మహేందర్, మెతుకు లింగారెడ్డి, తాడిచెట్టి రాజు, రాగుల రాజు, మెతుకు రమణ రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెతుకు రాజు రెడ్డి, రాగుల రఘు,రాగుల వేణు, కారోబార్ మెట్టు వెంకట్ రెడ్డి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ రెడ్డి ట్రస్ట్ ద్వారా అంగన్వాడి కేంద్రానికి చేయూత

చిలప్ చేడ్,17మార్చి జనంసాక్షి :- మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ గ్రామంలోని గల అంగన్వాడి కేంద్రానికి చండూర్ గ్రామానికి చెందిన చౌటకూర్ గోవర్ధన్ రెడ్డి తన గోవర్ధన్ రెడ్డి ట్రస్టు ద్వారా అంగన్వాడీ కేంద్రానికి 20 వేళ రూపాయల ఆట వస్తువులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ , ఉప సర్పంచ్ శ్రీరాములు, ఆర్ ఐ సునీల్ కార్యదర్శి కృష్ణ, అంగన్వాడి టీచర్ ప్రశాంతి గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్ద శంకరంపేట. మార్చి 17 (జనం సాక్షి) యాసంగి 2025- 26 గాను రైతు భరోసా నగదు బదిలీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వము మార్గదర్శకాలు విడుదల చేసిందని పేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు.దీనికి గాను 28-02-2026 వరకు వచ్చిన కొత్త పట్టాదారులు సంబంధిత క్లస్టరు వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి దరఖాస్తు ఫారం ,తమ పట్టాదారు పాస్బుక్ జిరాక్స్ , ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ లను జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇదివరకు రైతు భరోసా వస్తున్న రైతులు తమ బ్యాంకు అకౌంట్ నంబరు మార్పు కొరకు లేదా మొబైల్ నంబర్ మార్పు కొరకు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను కలిసి మార్పు చేయించుకోగలరనీ అన్నారు. గతంలో ఇవ్వని పాత పట్టా దారులు కూడా తమ బ్యాంకు వివరాలను దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈనెల 25 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు. కావున సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



## శివాలయం గుడికి సీసీ కెమెరాలు అందజేత



రేగోడ్,మార్చి17(జనంసాక్షి): మాస శివరాత్రిపురస్కరించుకొని రేగోడు మండల పరిధిలోని మర్పల్లి గ్రామ శివాలయంకు మంగళవారం సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ రాములు తెలిపారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మా గ్రామ శివాలయం కు వట్టిపల్లి మండల్ కేరూరు గ్రామానికి చెందిన వీరన్న పాటిల్ నాలుగు సీసీ కెమెరాలు,మరపల్లి గ్రామానికి చెందిన నాగరాజు రూటర్, నారాయణఖేడ్ ప్రభాకర్ గౌడ్ సోలార్ సిసి కెమెరా వీటి విలువ సుమారు 40 వేల రూపాయలు విలువగల కెమెరాలను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మాస శివరాత్రి సందర్భంగా శివాలయం కు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద పస్యాల కమలమ్మ అంబయ్య నిర్వహించడం జరిగిందని వారికి మర్పల్లి గ్రామస్తుల తరుపున ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగిందని తెలిపారు. అనంతరం దాతలకు గ్రామస్తులతో కలిసి శాలువా,పూలమాలతో సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరారెడ్డి,మాజీ సర్పంచ్ భూమిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గద్వాల టౌన్ మార్చి 17 జనంసాక్షి : గద్వాల మండలం అనంతపురం గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులే కలెక్టర్ గా కృపాకర్, డిఈఓ గా పూజిత,ఎంఈఓగా రఘువరన్, హెచ్ఎంగా చిన్నారి,ఎంపీడీఓగా అక్షయ వీరందరు కలిసి ఉపాధ్యాయుల స్థానంలో అక్కడున్న పలువురిని ఎంతో చక్కగా ఆకట్టుకున్నారు. హెచ్ఎం రజిని,ఉపాధ్యాయినీలు బాలమణి, ప్రశాంతి, జయలక్ష్మి,ఉపాధ్యాయులు లక్ష్మయ్య శెట్టి,గోపాల్,మధుసూదన్ శెట్టి విద్యార్థులను అభినందించారు.



# ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకా

జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య

తూప్రాన్ మార్చి 17 ( జనం సాక్షి): పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి రాకుండా పశువులకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య తెలిపారు. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను మెదక్ జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య పరిశీలించారు. టీకాల కార్యక్రమ పనితీరును చూసిసంతృప్తి వ్యక్తం చేశారు .వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాప్తి వలన ఒక పశువు నుండి మరో పశువుకు వేగంగా సోకుతుంద అని



వ్యాధి గ్రస్త పశువు నోట్లో , గిట్టలలో పుండ్లు ఏర్పడి మేయడం నడవడం జరుగద అని అధిక జ్వరం వస్తుంద నీపాడి పశువుల పాల ఉత్పత్తి తగ్గుతుందని, నోట్లో నుండి చొంగ కారుతుంద ని పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుంది అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో తూప్రాన్ మండల పశు వైద్య అధికారిని డాక్టర్ లక్ష్మి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప కేంద్రం పశువైద్య సహాయకులు లింగమూర్తి గోపాలమిత్ర అశోక్ గ్రామ వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను విస్మరించడం అప్రజాస్వామికం

### ఇందిరమ్మ కమిటీ సభ్యులు మోత్కు లక్ష్మణ్, వల్లాద్రి రవీందర్ రెడ్డి



నంగునూరు, మార్చ్ 17 (జనం సాక్షి) నంగునూరుమండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో స్థానిక ఇందిరమ్మ కమిటీసభ్యులనుసంప్రదించకుండా, వారిని పూర్తిగా విస్మరించి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మోత్కు లక్ష్మణ్,వల్లాద్రి రవీందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలను గుర్తించడంలో కమిటీ సభ్యుల పాత్ర కీలకం కాగా, అధికారుల తీరు కమిటీ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోందని మండిపడ్డారు.అధికారుల , కొందరు నాయకుల జోక్యంతో కమిటీ సభ్యులను ఉత్సవ విగ్రహాలుగా మార్చడం అప్రజాస్వామికం.ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కమిటీలను పక్కనపెట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తే చూస్తూ ఊరుకోం.వెంటనే ఈ ప్రక్రియను నిలిపివేసి, కమిటీ సభ్యుల సమక్షంలో పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోతే లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# రింగ్ రోడ్డు అనుకోని ప్రమాదకరంగా వ్యవసాయ బావి

## సేఫ్టీ వాల్ నిర్మించకపోవడంతో ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం

## కాంట్రాక్టర్ అలసత్వం, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం



నంగునూరు, మార్చ్ 17 (జనం సాక్షి) నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రింగ్ రోడ్ అనుకొని తిమ్మాయిపల్లి నుండి బందారం వెళ్లే దారిలో రింగ్ రోడ్డు అనుకోని వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. రింగ్ రోడ్డు పనులు పూర్తయి 2 సంవత్సరాలు కావస్తున్న టర్నింగ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావికి సేఫ్టీ వాల్ నిర్మించకపోవడం, కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం , ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వహించడం పట్ల , స్థానిక గ్రామస్తులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రయాణికుల భద్రత దృశ్య సేఫ్టీ వాల్ నిర్మించాలని కోరుతున్నారు.

కాంట్రాక్టర్ ,అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

గ్రామస్థుడు పిల్లి స్వామి రింగ్ రోడ్డు కు అనుకోని టర్నింగ్ వద్ద ప్రమాదకరంగా ఉన్నటువంటి వ్యవసాయ బావి తనదేనని, ప్రయాణికులకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున, పనులు జరిగే సమయంలో కాంట్రాక్టర్‌కి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదు, ఇప్పటికైనా తక్షణమే సేఫ్టీ వాల్ నిర్మించాలని కోరుతున్నాం అన్నారు.





# జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ రైతులకు శిక్షణ : ఏవో

చిలప్ చేడ్,17మార్చి జనంసాక్షి : మండలంలోని శిలంపల్లి రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిలప్ చేడ్ మండలంలో శీలంపల్లి, గంగారం గ్రామాలను ఈ పథకానికి ఎంపిక చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ పుణ్యవతి రైతులకి ఈ కార్యక్రమం యొక్క ముఖ్యతను వివరించి ప్రకృతి వ్యవసాయ కిట్లను అలాగే భూసార పరీక్ష పత్రాలను అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ పుణ్యవతి భూసార పరీక్ష పాత్రలోని పోషక మూలకాల లభ్యతను వాటి విశిష్టతను రైతులకు వివరించడం జారింది. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ గౌడ్,ఏఈఓ లు అనిత ,కృష్ణవేణి సర్పంచ్ లు రాజేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి,ఉపసర్పంచ్ కిష్టారెడ్డి,రైతులు సంజీవ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,గోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ



చిలప్ చేడ్,17మార్చి జనంసాక్షి : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో మంగళవారం నాడు రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రామంలోని గల 10 మంది నిరుపేద ముస్లిం సోదరి సోదరులకు దుస్తూలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి,పాపయ్య,నసీరుద్దీన్, ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలి

## ఆరోగ్య బీమా పథకాలను విస్తరించాలి

## వృత్తి భద్రతకు చర్యలు తీసుకోవాలి

## టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

సంగారెడ్డి టౌన్ మార్చి 17 (జనం సాక్షి) వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలని, దీనికి సంబంధించిన పథకాలను మరిన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియు డబ్ల్యూజె-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం వార్త ల్యాప్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవచ్చునని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి తగిన విధంగా జర్నలిస్టులము కూడా మారుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వర్క్ షాపుల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో వారి సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పై దృష్టి సారించాలని కోరారు. చివరకు తమ కుటుంబాన్ని, ఎంతో విలువైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా వృత్తినిబద్ధతకు కట్టుబడి ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది తీవ్ర గాయాల పాలవుతున్నారని, దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సందర్భాలలో జర్నలిస్టుల కుటుంబాలకు తీరని నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల ప్రమాద బీమా ఉన్నట్లయితే ఆయా కుటుంబాలకు ఎంతో కొంత ఆసరా కలుగుతుందని చెప్పారు. ఈ విషయంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తగిన విధంగా స్పందించాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు సంబంధించిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర అధికారులకు రాష్ట్ర అధికారులు నివేదించాల్సిందిగా యాదగిరి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మరిన్ని వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి వరకు విస్తరించాల్సిందిగా కోరారు. దీనికి పి ఐ బి అదనపు డీజీ శృతి పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి వెలిగించి వర్క్ షాపును ప్రారంభించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు,గ్రామీణ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# బిర్లా సైన్స్ మ్యూజియం సందర్శనకు వెళ్లిన జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ విద్యార్థులు

నాగల్గిద్ద మార్చ్ 17 (జనం సాక్షి) పీఎం శ్రీ పథకంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 6వ 7వ తరగతుల విద్యార్థులందరినీ 4 ఆర్టీసీ బస్సులలో విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం సందర్శనకు 240 మంది విద్యార్థులను తీసుకెళ్లడం జరిగింది. మొత్తం నాలుగు విడుదలలో 880 మంది విద్యార్థులు తీసుకెళ్దామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ అన్నారు . విజ్ఞాన విహారయాత్ర తో పాటు గతంలో ఇక్రిస్యాట్, బ్యూటీషియన్ కోర్స్ అనూస్, కంది ఐ ఐ టి సైన్స్ అండ్ టెక్నాలజీని సందర్శించామన్నారు. పీఎం శ్రీ ఆధ్వర్యంలో తమ పాఠశాలలో అటల్ థింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం ఏర్పాటు చేశామని, సంగీతము, కరాటే, యోగ, బ్యూటిషన్ కోర్సులను తమ విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలతో పాఠశాల అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్నారు . నారాయణఖేడ్ పట్టణ వాసులు తమ పాఠశాల అందించే నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్న భోజనం పాఠ్యపుస్తకాలు దుస్తులు ఇలాంటి అనేక సౌకర్యాలను ఉచితంగానే పొంది అవకాశం ఉందన్నారు. పాఠశాల బలోపేవేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్,చంద్రశేఖర్ ఆచార్య, రాజయ్య, కిరణ్ , సంగ్రాం, కిరణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ పర్యటనలో బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని కలిసిన స్థానిక నాయకులు

నాగల్గిద్ద మార్చ్ 15 (జనం సాక్షి) : నారాయణఖేడ్ నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైస్సార్ సీపీ రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు కలిసి ఆయనను ఆత్మీయంగా పలకరించారు. ఈ సమావేశంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి యువ నాయకులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. అలాగే ప్రాంతీయ అభివృద్ధి, యువతకు అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల ప్రాముఖ్యత వంటి విషయాలపై కూడా స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగి, స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా అవుసుల భవాని

పెద్ద శంకరంపేట మార్చ్16( జనం సాక్షి) మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా అవుసుల భవాని తిరిగి నియామకమయ్యారు. గతంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఉన్న భవాని పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సూచన మేరకు భవాని తిరిగి



సోమవారం నాడు గాంధీభవన్ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి మహిళా అధ్యక్షురాలు అలకలాంబ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సూచన మేరకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. దీంతో మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఆవుసుల భవానిని తిరిగి నియమించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించినట్లు ఆమె తెలిపారు.






## ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు శిక్షణ

కొల్చారం, మార్చి 17 (జనం సాక్షి): కొల్చారం మండలంలో పోతంశెట్టిపల్లి, రంగంపేట రైతు వేదికలలో రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. వ్యవసాయంలో భాగంగా మండలంలో నాలుగు క్లస్టర్లను సెలెక్ట్ చేయడం జరిగిందని కొల్చారం అంశానిపల్లి పోతంశెట్టిపల్లి ఎనగండ్ల ఒక్కో క్లస్టర్లో 125 మంది రైతులను సెలెక్ట్ చేసి వాళ్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం కిట్లు మరియు సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సంబంధిత క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




తూప్రాన్ మార్చి 17 (జనం సాక్షి): మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని తూప్రాన్ ఎ ఎస్ఐ పద్మ సూచించారు. మంగళవారం తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా లో సిబ్బంది తో కలిసి ప్రగతి ప్రణాళికలో డ్రగ్స్ ఫ్రీ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు మత్తు పదార్థాలు,మద్యం సేవించి వాహనం నడపవద్దని, నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధిగా అందె అశోక్

చేర్యాల (జనంసాక్షి) మార్చి 17 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన అందె అశోక్ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం జేఏసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం గత 10 సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించినందుకు గాను నియమించినట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను నెరవేర్చే ఉద్యమంలో భాగంగా గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




## మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

సంగారెడ్డి మార్చి 17(జనం సాక్షి) మహిళా సాధికారతతోనే నవ సమాజ నిర్మాణం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం టి.టి.యు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ నేటి సమాజానికి వెలుగు రేఖలు మహిళలు మాత్రమే అన్నారు.ఒక తల్లిగా, చెల్లిగా, ఆలిగా వారు పోషిస్తున్న పాత్ర ఎనలేనిది అన్నారు.




టి.జి. ఓ జిల్లా అధ్యక్షులు వైద్యానాథ్ మాట్లాడుతూ "మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా నేడు అంతరిక్షం నుంచి రక్షణ రంగం వరకు అన్నింటా తమ ముద్ర వేస్తున్నారని" కొనియాడారు.అనంతరం టి.టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు.ఎం. మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కోరారు.టి టి యు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం పురోగమిస్తుందని వారు స్పష్టం చేశారు. ?అనంతరం సదాశివపేట్ మండల విద్యాధికారి ఎన్. శంకర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎన్ని సమస్యలున్న విధులపట్ల నిబద్ధతో పని చేస్తున్నారని కొనియాడారు.
ఈ కార్యక్రమం లో టి.టి.యు రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య,టి.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం. శంకర్, బట్టు నర్సింహా రాజు ,జిల్లా కార్యదర్శులు రాములు, టి.టి.యు సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, ప్రధానకార్యదర్శి జగదీశ్వర్,మహిళా కార్యదర్శులు సౌజన్య,ప్రధానోపాధ్యాయులు జయసుధ,ఝాన్సీ,ఉపాధ్యాయులు జయశ్రీ, వినోద,లలితంబిక, ఇందిరా దేవి, లత, రజిని,సభ్యులకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కేలో ఇండియా కరాటే పోటీల్లో విద్యార్థికి గోల్డ్ మెడల్

సదాశివపేట మార్చి 17(జనం సాక్షి) కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేలో ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ రాష్ట్ర స్థాయి లీగ్ 2025-2026 పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన నంది గారి సహస్రను బొబ్బిలి గామా మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్ నాయకులతో కలిసి సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బైంసా నిర్మల్ జిల్లాల్లో జరిగిన కుంపు కరాటే పోటీల్లో సదాశివపేట పట్టణానికి చెందిన నంది గారి సహస్ర గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి గామా గ్రామస్తులు మెడల్ సాధించిన విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులను అభినందించారు. కృష్ణారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించిన నిర్మలా జగ్గారెడ్డి**

**రూ. 3 కోట్ల తో ఈద్గా అభివృద్ధి కోసం ప్రతిపాదనలు**

**రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించిన నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ మార్చి 17 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణం లోని హౌస్టల్ గడ్డ వద్ద గల ఈద్గా మైదానాన్ని సోమవారం టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ రోజున ఈద్గా వద్ద వేలాదిమంది ముస్లిం సోదరులు నమాజ్‌లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఈద్గా వద్దకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకు ండా చూడాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ రోజు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని , అవసరమైతే ట్రాఫిక్ ను నియంత్రించాలని సంగారెడ్డి రూరల్ సిఐ ని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి కోసం రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని, జగ్గారెడ్డి గారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని వివరించారు. ఈద్గా వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హఫీజ్, కౌన్సిలర్ నవాజ్, ఫాయిజ్ , ఈద్గా కమిటీ సభ్యులు అతీకుద్దీన్, బాబర్, షఫీ లతో పాటు మైనార్టీ నాయకులు అన్వర్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.



## శంకరంపేటలో యజమానిలేని వాహనాలు

పెద్ద శంకరంపేట: మార్చి 17 ( జనం సాక్షి ) మెదక్ జిల్లా అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్‌లో యజమానులు లేకుండా వదిలివేయబడిన 7 వాహనాలను పోలీసులు గుర్తించి భద్రపరిచారు.పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, వీటి నమోదిత యజమానులకు ఇప్పటికే భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023 చట్టంలోని సెక్షన్ 106 ప్రకారం భారత తపాలా ద్వారా నోటీసులు పంపినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదన్నారు.దీంతో ఈ ప్రకటన ద్వారా చివరి అవకాశం కల్పిస్తూ, సంబంధిత యజమానులు లేదా చట్టబద్ధ హక్కు కలిగిన వారు ప్రకటన తేదీ నుంచి 15 రోజుల్లోపు శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్‌కు హాజరై, వాహనాల అసలు నమోదు పత్రం (ఆర్‌సీ)తో పాటు ఇతర అవసరమైన పత్రాలు చూపించి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. గడువులో ఎవరూ హాజరుకాకపోతే, ఈ వాహనాలను యజమాని లేని ఆస్తిగాపరిగణించి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 503 ప్రకారం వేలం వేయడం లేదా చెత్తగా (స్క్రాప్) మార్చడం వంటి చట్టపరమైన చర్యలుతీసుకుంటామని తెలిపారు. ఈ వాహనాల్లో టీవీఎస్ ఎక్స్ఎల్, యమహా ఎఫ్‌జెడ్, బజాజ్ అవెంజర్, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిళ్లు, డీజిల్ ఆటో రిక్షా ఉన్నాయి.



# భక్తిశ్రద్ధలతో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

వెల్దుర్తి మార్చి 17 జనం సాక్షి
భక్తుల కోరికలు తీర్చే దైవం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అని పీఠాధిపతి మాధవానంద సరస్వతి భక్తులకు ప్రవచనాలు చేశారు. మంగళవారం మండల పరిధిలోని బస్వాపురం గ్రామం వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ 49 వవార్షికోత్సవంలోని దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించారు అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మధ్యకన్నుల పండుగ సాగింది ఆలయంలో కొలువైన స్వామికి ఎంతో ప్రత్యేకత ఉందని భక్తులు మొక్కుకున్న కోరికలు తీరుతాయన్నారు. ధర్మాన్ని కాపాడితే ఆధర్మమే మనను కాపాడుతుందన్నారు. స్వామివారిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు



చేశారు. కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్ రాములు, కోశాధికారి రామగౌడ్
భక్తులు నరేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్ మల్లేశం వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి మల్లేశం గౌడ్ రమేష్ గౌడ్ మోహన్ రెడ్డి మాణిక్య రెడ్డి నర్సింలులు గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.



# నక్ష పానాది సర్వే చేయించాలి

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్



నాగల్గిద్ద మార్చ్ 17 (జనం సాక్షి)
మనూర్ మండలంలోని దూదగొండ నుంచి గట్టు లింగంపల్లి గ్రామం వరకు నక్ష పానాది సర్వే చేయించాలని కోరుతూ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకాంత్ ఆధ్వర్యంలో దూదగొండ గ్రామస్తులు మంగళవారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ మార్గం చుట్టూ తమ వ్యవసాయ పొలాలు ఉన్నాయని, వర్షాకాలంలో పొలాలకు వెళ్లడం అలాగే పండించిన పంటలను మార్కెట్‌కు తరలించడం చాలా కష్టంగా మారిందని తెలియజేశారు. అందువల్ల సంబంధిత అధికారులతో సర్వే నిర్వహించి, రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దూదగొండ గ్రామ సర్పంచ్ చంద్రకళ, మాజీ సర్పంచ్ రాజు, అరుణ్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనం, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

## ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి

నాగల్గిద్ద మార్చి 15 (జనం సాక్షి)
నాగల్ గిద్ద మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనం, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారు. స్థానిక మహిళలు, గ్రామసభ సభ్యులు, అధికారులు, విద్యార్థులు మొదలైనవారు ఘనంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో మహిళా సాధికారతకు మహిళా సమైక్య భవనాలు కీలకం. ఈ భవనం ద్వారా మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం విద్యార్థుల భద్రతను మరింత బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయి. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మహిళలకు, పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఈ రకమైన పనులు మండల అభివృద్ధికి మొదటి దశ. మీ అందరి సహకారంతో మన నియోజకవర్గం అభివృద్ధిగా జరుగుతుందని అని పేర్కొన్నారు. నాగల్ గిద్ద మండలానికి ఎస్సీ హాస్టల్ మరియు గురుకుల పాఠశాల మంజూరైనవని వాటిని కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామని గ్రామాలలో ఎక్కడైనా నీటి సమస్యలు ఉండకూడదని ఉద్దేశంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి గ్రామలలో మరియు తాండలలో నీటి సమస్య ఉండకూడదని ఎమ్మెల్యే అధికారులకు సుచించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్రామ సర్పంచ్ లక్ష్మీ లక్ష్మణ్, శ్రీకాంత్ పిఏసిఎస్ మాజీ చైర్మన్, సంజు పాటిల్, గుండేరావు పాటిల్, మండలాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళా సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట నష్టం పై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తాం : ఏడిఏ



నంగునూరు, మార్చ్ 17 (జనం సాక్షి)
నంగునూరు మండలంలోని గట్లమల్యాల, అక్కెనపల్లి , గ్రామాల్లో సోమవారం రోజు రాత్రి కురిసిన అకాల వర్షానికి ,వీదురుగాళ్లకు మొక్కజొన్న పంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మంగళవారం రోజు ఉదయం వ్యవసాయ శాఖ అధికారిఏడీఏ పద్మ ఆధ్వర్యంలో గట్లమల్యాల, అక్కెనపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటను పరిశీలించి . ప్రాథమికంగా వైపరీత్యం వల్ల జరిగిన పంట నష్టాన్ని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అం చనా ప్రకారం గట్ల మల్యాల లో800 ఎకరాలు, అక్కినపల్లిలో 350 ఎకరాలు కొండం రాజు పల్లి లో 8 ఎకరాలు,ఖాతా లో 9, మగ్దంపూర్, పాల మాకుల నంగునూరు గ్రామాల్లో 5 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని అంచనాలు పంపడం జరిగిందన్నారు. ఏవో గీత, ఏఈఓ బాపు రాజు సర్పంచులు ఇంగే నరేష్,సరోజన, ఉప సర్పంచ్ శ్రీనివాస్,రైతులు,తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లికి బోనాలు

పెద్ద శంకరంపేట. మార్చి 17.( అక్షర కలం). పెద్ద శంకరంపేట లోని దుర్గమ్మ తల్లి అమ్మవారి కి పెద్ద శంకరంపేట లో ఆయా కాలనీలలోని మహిళలు మంగళవారం అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఉదయం దుర్గమ్మ తల్లి ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆయా కాలనీల నుండి మహిళలు భాజా బజంత్రీలతో శివసత్తుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ (డేవిడి) వద్దకు చేరుకోగా అక్కడినుండి భాజా బజంత్రీలతో దుర్గమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మహిళలు తమ మొక్కులను బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుండి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక, గ్రామ పెద్దలు, మహిళలు ,యువకులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లికి బోనాలు



పెద్ద శంకరంపేట. మార్చి 17.( జనం సాక్షి )
పెద్ద శంకరంపేట లోని దుర్గమ్మ తల్లి అమ్మవారి కి పెద్ద శంకరంపేట లో ఆయా కాలనీలలోని మహిళలు మంగళవారం అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఉదయం దుర్గమ్మ తల్లి ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆయా కాలనీల నుండి మహిళలు భాజా బజంత్రీలతో శివసత్తుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ (డేవిడి) వద్దకు చేరుకోగా అక్కడినుండి భాజా బజంత్రీలతో దుర్గమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మహిళలు తమ మొక్కులను బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుండి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ

నారాయణపేట మార్చి 17(జనం సాక్షి): నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో మంగళవారం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ కు సంబంధించిన 148 చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివా రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా ఉందన్నారు. ఈ పథకం ద్వా రా పేదలు తమ ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆనందంగా జరుపు కుంటున్నారని అన్నారు. మత్స్య సహ కార సంఘం జిల్లా అధ్యక్షు డు కాంత్ కుమార్,ఎమ్మెల్యే సహాయకుడు చిట్టెం మాధ వరెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ,ఆర్ ఐ గోపాల్ రావు,జాజాపూర్ సర్పంచ్ కే.సంగీత లబ్ధిదారులు పాల్గొన్నారు.





## ముస్లింలకు సోదరులకు గిఫ్ట్ ప్యాకెట్ పంపిణి

శ్రీరంగాపూర్ మార్చి 17 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ప్రజలకు కానుకగా ఇచ్చిన రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు తాసిల్దార్ వరలక్ష్మి ఆదేశాలతో జానంపేట సర్పంచ్ రాముడు, తాటిపాముల సర్పంచ్ ముంత శిరీష, నాగాసానిపల్లి సర్పంచ్ సుజాత, ఆ గ్రామాల ముస్లిం సోదరులకు సర్పంచుల ఆధ్వర్యంలో రంజాన్ గిఫ్టును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధాకృష్ణ, విఆర్ఓ రాములు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పాండేశ్వర్ రెడ్డి అకాల మరణం దురదృష్టకరం

### కాంటినెంటల్ హాస్పిటల్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




వనపర్తి బ్యూరో మార్చి 17 జనం సాక్షి
పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండేశ్వరి రెడ్డి మృతి చెందడం దురదృష్టకరమని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11:30 గంటలకు మృతి చెందడం విషాదకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని కుమారుడు యుగంధర్ రెడ్డి తో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రంగాపురం రామచంద్రారెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

నారాయణపేట మార్చి17(జనం సాక్షి): భగత్ సింగ్ 95 వ వర్ధంతి సభలను జయప్రదం చేద్దాం. భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖదేవుల ఆశయాలను కొనసాగిద్దాం అన్ని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌అన్నారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ గ్రౌండ్ హైస్కూల్ గ్రౌండ్ లో పిడిఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 23 నుండి 30 వరకు భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖదే వుల 95 వ వర్ధంతి సభలను విస్తృతంగా జరుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు సురేష్ , నాయ కులు కురుమూర్తి ,నితిన్ రాకేష్ ,అనిల్ ,రాము ,అశోక్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.



## పశువుల సంతను పునర్ ప్రారంభించిన సర్పంచ్



మల్దకల్ మార్చి17(జనంసాక్షి) మల్దకల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రైతు సంబరాల ఆవరణలో మంగళవారం పశువుల సంతను గ్రామసర్పంచ్ ఉప్పరిచిట్టెమ్మ గోపాల్ పునరు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం పశువులు మేకలు గొర్రెలు సంత జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి శనివారం గ్రామంలో కూరగాయల సంత యధావిధిగా జరుగుతుందని పశువులు గొర్రెల సంత లేనందున ఇక్కడ ఏర్పాటు చేసినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వచ్చిన రైతులకు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సంత ప్రారంభం రోజున అధిక సంఖ్యలో రైతులు తమ ఎద్దులను,గొర్రెలు,మేకలను విక్రయించడానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డమీది సత్యమ్మ ,ఈవో మాబి,వార్డు మెంబర్లు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు తగవు



### అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంత ఆచార్యులు

శ్రీరంగాపూర్ ఆంధ్రప్రదేశ్ 17 జనం సాక్షి.
?తుంగతుర్తి ఎమ్మెల్యే తీరును ఖండించిన వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చకులు తుంగతుర్తి శాసనసభ్యులు బ్రాహ్మణ సమాజాన్ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏమాత్రం ధర్మం కాదని, ప్రజాప్రతినిధి హోదాలో ఉండి ఒక సామాజిక వర్గాన్ని నిందించడం అత్యంత శోచనీయమని వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంత ఆచార్యులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో అర్చక సంఘం ప్రతినిధులు మాట్లాడారు. లోక కళ్యాణం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం దైవ సేవలో గడిపే బ్రాహ్మణులను, అర్చకులను రాజకీయాల్లోకి లాగడం సరికాదని వారు పేర్కొన్నారు.
శాసనసభ్యుడి వ్యాఖ్యలు బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీశాయని, తక్షణమే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
"కులమతాలకు అతీతంగా అందరినీ గౌరవించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉంది. కానీ ఓట్ల రాజకీయాల కోసం ఒక వర్గాన్ని టార్గెట్ చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం" అని సంఘం నేతలు మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్చక సమాజం ఏకమై నిరసనలు చేపడుతుందని హెచ్చరించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన అర్చకులు, పాల్గొన్నారు.

## ఎస్సై నరేష్ కుమార్‌ను సన్మానించిన సిపిఎం నాయకులు

వీపనగండ్ల,మార్చి 18 (జనం సాక్షి )
సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన ఎస్సైగా నరేష్ కుమార్ విధులు నిర్వహిస్తున్న సందర్భంగా సిపిఎం మండల నాయకులు సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య,మండల నాయకులు వీ కృష్ణయ్య బాలగౌడు,ఆశన్న,ఈశ్వర్, నిరంజన్,గోపల్ దీన్నే ఉపసర్పంచ్ వెంకటస్వామి, సగినంపల్లి రాములు, రంగస్వామి,తిరుపతయ్య, వెంకటేశ్వర్ గౌడ్,నవీన్,శ్యామ్, కాసిం, ఫీలయ్యా పాల్గొన్నారు.





## కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం

కృష్ణ, మార్చి 17 (జనం సాక్షి ): పేదప్రజల ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం వరం అని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం కృష్ణ మండల రైతు వేదికలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశా లమేరకు కృష్ణ మండలా నికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు యుగాది కానుకగా పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ముస్లిం భాంధవులకు రంజాన్ తోహఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ నాయకులు , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , ఎంపీడీఓ విజయలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అన్ని గ్రామాల సర్పంచులు , ఇతర పార్టీ ల నాయకులు, లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా అవకాశం ఇవ్వండి

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తా సినియర్ నాయకులు క్యామా బాలరాజు

ఖిల్లా ఘనపురం, 17, మార్చ్, (జనం సాక్షి ): ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇస్తే పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు క్యామా బాలరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్యామా బాలరాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిక్కచ్చిగా పని చేస్తున్నాను అని ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంగం ఉపాధ్యక్షులు చిన్న రెడ్డి శాసన సభ్యులు గా ఉన్నప్పుడు, ఎన్నికలలో సమయంలో ఇతర పార్టీలకు ఏమాత్రం తగ్గకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కష్ట పడ్డం అని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన పార్టీ ని అంటి పెట్టుకొని ఉన్నామని అన్నారు. గతంలో రెండు పర్యాయల ఎంపిటిసి ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దలు జిల్లెల చిన్నరెడ్డి నాపై నమ్మకం తో ఎంపిటిసి గా బి ఫామ్ ఇవ్వడం జరిగింది అని గుర్తు చేశారు. పిలిస్తే పలుకే విదంగా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయము పరుస్తూ అంతిమంగా పార్టీ నియమ నిబంధనలు పాటిస్తానాని కావున పెద్దలు జిల్లెలా చిన్న రెడ్డి,శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డిలు మాకు సమూచిత స్థానం కల్పిస్తారని మండల అధ్యక్షులు గా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా క్యామా బాలరాజు తెలిపారు.

# హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

- బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, జిల్లా అధ్యక్షులు కొండ సత్య యాదవ్
- రామ్ లీలా మైదానం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ



మక్తల్, మార్చి 17 (జనంసాక్షి) ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, జిల్లా అధ్యక్షులు కొండ సత్య యాదవ్ అన్నారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విఫలమైన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం మక్తల్ లో బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ధర్నా నిర్వహించారు.

పట్టణంలోని రామ్ లీలా మైదానం నుండి భారీ ర్యాలీగా వచ్చిన బిజెపి శ్రేణులు తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతు భరోసా, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఇలా అన్ని విషయాల్లో ఇచ్చిన హామీలను అమలుపరచకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. రాబోయే కాలంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మక్తల్ నుండి నారాయణపేటకు నాలుగు లేన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని గొప్పగా శంకుస్థాపన చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి మూడు నెలలు దాటిన తట్టెడు మన్ను తీయలేదు కదా ఈంచ్ రోడ్డు పడలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో మక్తల్ నుండి నారాయణపేటకు బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి, నాయకులు కర్ని స్వామి, దేవరింటి నరసింహ రెడ్డి, కావలి వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రాములు, అర్బన్, రూరల్ మండలాల అధ్యక్షులు బి.రాజశేఖర్ రెడ్డి, ఎం. ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పీకే .నరసింహ, టప్ప కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, కాట్రేవుపల్లి సర్పంచ్ బాల్రాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు వన్నడ శ్రీకాంత్, బుగ్గన, చందాపూర్ రాము, బాల్రెడ్డి, నగరేష్, విద్యాసాగర్, అమరచింత శివరాములు, మహదేవ్, నరసింహారెడ్డి, బ్యాటరీ రాజు, నాగరాజు, కొండయ్య, శ్రీధర్, రాజు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడమే లక్ష్యం

- ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ
- పార్లమెంటు కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి




ఉర్కొండ మార్చి 17, (జనం సాక్షి) మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నమని యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం అనేది యువతలో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడానికి, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించే గ్రామీణ/పట్టణ క్రీడా ఉత్సవంఅని. ఇది "ఖేలో ఇండియా" విజన్‌లో భాగంగా, గ్రామీణ ప్రతిభను వెలికితీయడానికి, క్రీడా సంస్కృతిని పెంచడానికి, 'ఫిట్ ఇండియా' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని అన్నారు.
పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో, స్థానిక నాయకత్వంలో ఈ క్రీడలు పెద్ద ఎత్తున జరుగుతాయని తెలియజేశారు.
క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారనీ,క్రీడల ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి పెరుగుతాయన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం దీని ముఖ్య ఉద్దేశమని స్థానిక యువత, విద్యార్థులు, మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటారనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే రాజేందర్గౌడ్, మండలప్రధానకార్యదర్శి బ్రహ్మాచారి,ఉపాధ్యక్షులు శివ ప్రవీణ్ రెడ్డి, రవీందర్ ,సందీప్ కుమార్ ,మల్లేష్ , అఖిల్ ,లక్ష్మణ్ గౌడ్, బీజేవైయం మండల అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి , గిరిజన మోర్చాఅధ్యక్షులు కిరణ్ నాయక్ , రామాంజనేయులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయం పరిసరాల్లో పరిశుభ్రత

పెంట్లవెల్లి (జనం సాక్షి): పెంట్లవెల్లి మండలం మాధవస్వామినగర్ ప్రగతి ప్రణాళికలో భాగంగా దేవాలయం పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం గ్రామపంచాయతీలో దేవాలయం పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కంటే వెంకటస్వామి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. దేవాలయం చుట్టూ ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత చాలా ముఖ్యమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

– శ్రీరంగాపూర్ ఏఓ హైమావతి



శ్రీరంగాపూర్ మార్చి 17 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వ్యవసాయ రైతు సోదరులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకొనుటకు 17 మార్చి 2025 నుండి 25 మార్చి 2026 వరకు ప్రభుత్వము అవకాశం కల్పించినది. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినిగం చేసుకొని రిజిస్ట్రేషన్ అయిన తర్వాత పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులందరూ రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశాడు. దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు రైతు భరోసా అప్లికేషన్ ఫారం పట్టాదారు పాసు పుస్తకము కాపీ, ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్ చెక్ మొబైల్ నెంబర్ ఇవి సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ఏవో హైమావతి మండల వ్యవసాయ రైతులకు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మల్టీ పర్పస్ వర్కర్లను సమానంగా వేతనాలు ఇవ్వాలి

మల్దకల్ మార్చి మార్చి 17 (జనంసాక్షి)మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారంమీటింగ్ హాల్ తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ నాయకులుతో మండల స్థాయి కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది.తాటికుంట మద్దెలబండ,ఎలుకూరు, సద్దలోనిపల్లి,దాసరపల్లి, తూముకుంట,నాగర్ దొడ్డి, మంగంపేట,అమరవాయి, బిజ్జవరం గ్రామాల నుండి 53 మంది సర్వీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మబీ,మంగంపేట గ్రామ పంచాయతి కార్యదర్శి గాయత్రి,గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మహిళలతో శాలువా పూలమాలతో సన్మానం చేశారు.తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు, ఇటిక్యాల మండలం మహిళా కార్యదర్శి ఎం వినోద పాల్గొన్నారు.ప్రతి గ్రామములో సర్వీస్ వర్కర్స్ గా పని చేస్తున్న వర్కర్స్ లు పాల్గొని వారి ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్త్రీ పురుషులకు సమానంగా ఒక్క నెలకు ఒక్కరికి 20000 జీతభత్యాలు ఇవ్వాలి, రక్షణ దుస్తులు మాస్కులు బ్లౌజులు బూట్లు ఇవ్వాలి, గ్రామం శుభ్రపరచడానికి పారాగడపార, గంపలు పోరకలు ఇవ్వాలని, జీవిత బీమా ఇన్సూరెన్స్ మరణిస్తే తక్షణమే ఐదు లక్షలు ఇవ్వాలి, అందువలన కొత్తగా మల్టీపర్పస్ వర్కర్స్ ను కూడా మాన్ పవర్ పెంచాలి,ఆలస్య వేతనాలు వెంటనే ఇవ్వాలి ఇకనుంచి ప్రతి నెల నేరుగా వారి అకౌంట్లోనే డబ్బులు జమ చేయాలి ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి,ఒక్కరోజు ఒక వ్యక్తి ఎనిమిది గంటలు మాత్రమే పని కల్పించాలి శ్రమ దోపిడిని అరికట్టాలి వారు డిమాండ్ చేశారు.



# కాటవరం పాఠశాలను సందర్శించిన ఏఎంఓ దూకుడు శ్రీనివాస్



అడ్డాకుల మార్చి 17, (జనం సాక్షి)
మండలం కాటవరం ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఏఎంఓ దూకుడు శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని పాఠశాలలో ఏఐ (ఏ ఎక్స్ ఎల్ ) వేగవంతమైన అభ్యాసం/ త్వరితగతిన నేర్చుకునేందుకు తరగతులను ప్రారంభించాల్సిందిగా ఉపాధ్యాయులకు ఆయన ఆదేశించారు. ( ఎఫ్ ఎల్ ఎస్) ప్రాథమిక అక్షరాస్యత సర్వే కోసం మూడో తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. తదనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, బోర్డ్ పై రాసిన ఆంగ్లము పదాలను విద్యార్థులచే చదివించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాగిణి దేవి, ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, స్ట్రాంగ్ టీచర్ దండు రాఘవ, సిఆర్పి చిన్నయ్య పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరం హుండీ లెక్కింపు

-మొత్తం ఆదాయం రూ. 24.62 లక్షలు



అచ్చంపేట రూరల్, మార్చి 17 (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం.. శ్రీశైల ఉత్తర ముఖ ద్వారంగా పిలుస్తున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ అధికారులు మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ నాగర్ కర్నూల్ డివిజన్ అధికారి మదన్ కుమార్, ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన హుండీలను తెరిచారు. వాటిలో సంవత్సర కాలంలో భక్తులు వేసిన నగదు, ఇతర ఆదాయాన్ని లెక్కించారు. మొత్తం ఆదాయం రూ. 24,62,407 వచ్చినట్లు ఈవో తెలిపారు. ఆ సొమ్ము మొత్తాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయానికి సంబంధించిన వివిధ బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. భక్తులు ఆలయాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బాలికలకు వైద్య పరీక్షలు

మల్దకల్ మార్చి17(జనంసాక్షి)గద్వాల మండలం పరమాల గ్రామ సమీపంలోప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్దకల్ మండలం బిజ్వారంమహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ బాలికలకు పాఠశాలలోమెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిలకుమారి,జిల్లా స్పెషలిస్ట్ డాక్టర్లు, పి హెచ్ సిసిబ్బంది పాల్గొనగా,450 మంది బాలికలకు వైద్య పరీక్షలునిర్వహించారు.మందులను పంపిణీ చేశారు.ఈ మెడికల్ క్యాంపునకు డాక్టర్ ప్రవీణ్ డెంటిస్ట్,డాక్టర్ కీర్తి చిన్నపిల్లల వైద్య నిపుణులు,డాక్టర్ మౌనిక గైనకాలజిస్ట్, డాక్టర్ విజయ్ క్రాంతి, డాక్టర్ సమీన్ కౌసర్,ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము,పి హెచ్ ఎన్ నర్సమ్మ,ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పశుపోషకులు పశువులకు టీకాలు వేయించండి

మల్దకల్ మార్చి 17 (జనంసాక్షి)మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం మల్దకల్ మండలం పరిధిలోని పావనంపల్లి,ఎల్కూర్ గ్రామాలలో ఉచిత గాలికూంటూ వ్యాధి నివారణ టీకాల వేశారు. పావనంపల్లిలో సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు ప్రారంభించారు. పాల్వాయిపశు వైద్య అధికారిని డా. ఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశు వుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం,పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అప్పుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుంది.కాబట్టి గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులకు వివరించారు.పావనంపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 78 గో జాతి పశువులకు,51 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు చేశారు. సర్పంచ్ రాజేశ్వరి మాట్లాడుతూ పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు. రోగాల బారి నుంచి తమ పశువులను రక్షించాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, రామాంజనేయులు , పశు వైద్య సిబ్బంది మధు,రాముడు,శాంతిరాజ్ పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన



అడ్డాకుల మార్చి 17, (జనం సాక్షి)
గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై, కలిగే అనర్థాలపై విద్యార్థులకు అడ్డాకుల పియం శ్రీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోలీస్ శాఖ అడ్డాకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, కుటుంబాలు మరియు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యంపై కలిగే హానికర ప్రభావాలను వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు మత్తు పదార్థాల నియంత్రణ చట్టాల గురించి కూడా అవగాహన కల్పించారు. అనుమానాస్పద కార్యకలాపాలను గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. తదనంతరం మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి, సీనియర్ ఉపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా నిరంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు

ఊర్కొండ మార్చి 17, (జనం సాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు మండలంలోని ఊరుకొండపేట శ్రీ అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో భారతీయ జనతా పార్టీ నాయకులు తాడెం చిన్న ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుల సంఘ నాయకులు, యువకుల మధ్య ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా అందరి ఆశీస్సులు, అభినందనలకు ఋణపడి ఉన్నానని చెప్పారు. తన జీవితం మొత్తం ప్రజల సేవకే అంకితమని, చివరి రక్తబిందువరకు ప్రజల కోసమే అర్పిస్తానని స్పష్టం చేశారు. యువత మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. క్రీడలు లేదా ఇతర కార్యక్రమాల ద్వారా యువతను చైతన్యవంతులను చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.



## కాలుష్య నియంత్రణపై అవగాహన




గద్వాల నడిగడ్డ,మార్చి 17(జనం సాక్షి);
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అమలవుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, గద్వాల్లోని ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి డా. జి. విద్యుల్లత ఆధ్వర్యంలో నిర్వహిం చారు. విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యా వరణ నష్టాలపై అవగాహన కల్పించడం, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈకో క్లబ్ కన్వీనర్ డా. ఎస్. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ ప్రమాదాలను వివరించారు. క్యారీ బ్యాగులు,డిస్పోజబుల్ కప్పులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామగ్రి వంటి ప్లాస్టిక్ వస్తువులు సౌకర్యం కోసం విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని, అయితే అవి ఒక్కసారి వాడిన తర్వాత పారబోసి వేయబడటం వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా కరుగుటకు ఎన్నో సంవత్సరాలు పట్టడం వల్ల జీవవ్యవస్థ, వన్యప్రాణులు, జల వనరులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని చెప్పారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ షేక్ ఖలందర్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసే అలవాట్లు అలవరచుకోవాలని, పరిశుభ్రమైన మరియు స్థిరమైన వాతావరణం కోసం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం చివరలో ప్లాస్టిక్ రహిత, పర్యావరణ అనుకూల సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి కళాశాల ఉపాధ్యాయులు, ఈకో క్లబ్ సభ్యులు డా. ఎన్. హరినాథ్, జె. వెంకటేశం, డా. జి. గణేష్, సుబ్రమణ్యం, శంకర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్కోట మహారాజ్ జయంతి వేడుకలు

శివ్వంపేట మార్చి 17 జనంసాక్షి : ఈనెల 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠంలో అక్కల్కోట సమర్థ స్వామి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం, మార్చి 19న కలియుగ నాలుగవ దత్తావతారుడైన శ్రీ అక్కల్కోట సమర్థ స్వామినాథ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా పంచాయతన దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దత్త శ్రవణం,పంచాయతన సహిత మహా రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించబడతాయన్నారు. అనంతరం శ్రీ అక్కల్కోట స్వామి సమర్థ కలియుగ అవతారులకు ప్రత్యేక నివేదన చేసి, శ్రీ దత్త మంగళాష్టకం పఠనం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించనున్నారు. ఉగాది రోజు తెలుగు నూతన సంవత్సర ఆరంభం కావడంతో ఈ సృష్టికి కర్తలైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అవతారమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి అలాగే కలియుగ దత్తావతారుల దర్శనం ఎంతో శుభదాయకమని ఆయన పేర్కొన్నారు. ఉగాది రోజు ఈ దేవాలయాన్ని సందర్శించే భక్తుల మనోభీష్టాలు నెరవేరి సంవత్సరమంతా సర్వశుభాలు కలుగుతాయని విశ్వాసాన్ని ఆయన వ్యక్తి పరిచారు. దేవాలయానికి విచ్చేసే భక్తుల పేర్ల మీద గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి, గురుదేవుల ఆశీస్సులు అందజేయడం జరుగుతుందని శివకుమార్ గౌడ్ వివరించారు. అక్కల్కోట సమర్థ స్వామి మహారాజ్ 1856 సంవత్సరంలో ఉగాది రోజున అవతరించి, 1878 ఏప్రిల్ 30న సమాధి చెందారు. దత్తాత్రేయ సంప్రదాయానికి చెందిన ఈ మహాగురు 19వ శతాబ్దంలో భారతదేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో ఆధ్యాత్మిక బోధనలు చేసి కోట్లాది మంది భక్తులను ఆకర్షించారు. మహారాష్ట్రలోని అక్కల్కోటలో ఉన్న ఆయన ఆశ్రమం నేటికీ ప్రముఖ తీర్థయాత్రా స్థలంగా నిలిచి ప్రముఖంగా పేరు గడించిందన్నారు. అటువంటి మహానుభావుడైన దత్తావతార సమర్థ స్వామినాథ అక్కల్కోట మహారాజ్ దివ్యమూర్తిని శ్రీ గురు



పీఠంలో ప్రతిష్ఠించి, ఆరాధించడం శివ్వంపేట మండల ప్రజల పూర్వజన్మ సుకృతఫలమన్నారు. కాబట్టి సమస్త భక్తులందరూ సకాలంలో గురు పీఠానికి విచ్చేసి ఉగాది రోజు స్వామివారిని దర్శించుకొని ఆయన ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమాదేవి, సూర్యకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజారమణ గౌడ్, మారెళ్ల మోహన్ రావు, పబ్బ మహేష్ గుప్తా, శాస్త్రుల వామన శర్మ, నోముల హనుమంత్, రాజం బిక్షపతి, పీఠం కోఆర్డినేటర్ కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ లు పాల్గొంటారన్నారు.

# అభివృద్ధి, మౌలిక వసతుల రూపకల్పనలో జనాభా గణన

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి): అభివృద్ధి సంక్షేమ పథకాలు,మౌలిక వసతులు,ప్రణాళిక ల రూపకల్పన లో జనాభా గణన ఉపయోగ పడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చార్జి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021 లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా,పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తెలిపారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు.ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాల కు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం ,స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారు.జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం పరిశీలన : జిల్లా కలెక్టర్



పాపన్నపేట, మార్చి 17 (జనంసాక్షి)': పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆశాఖ సిబ్బందికి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. మంగళవారం పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపు ను ఆమె సందర్శించారు. ఆరు విభాగలలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల సరళిని పరిశీలించారు. 309 మంది రోగులు వైద్య శిబిరానికి తరలివచ్చారు.కలెక్టర్ వెళ్లిన అనంతరం జిల్లా వైద్యాధికారి శ్రీరాం హెల్త్ క్యాంపు ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మెదక్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ వో హరిప్రసాద్,పాపన్నపేట మెడికల్ ఆఫీసర్ అన్వర్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు శిక్షణ

న్యాల్ కల్, మార్చ్ 17, (జనం సాక్షి) : "ప్రకృతి వ్యవసాయం" ద్వారా సాగు చేసే విధి విధానాలపై రైతులకు మండల వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం రేజింతల్, వడ్డీ గ్రామాలకు చెందిన రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ ఆధారిత కిట్లను అందజేశారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు."జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం" కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాంకేతిక పద్ధతిలో వ్యవసాయం సాగు చేసే విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్, డిజిటల్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులతో నేరుగా సంభాషించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

## హామీలను మరిచిన కాంగ్రెస్

– ఎమ్మార్వో కు బిజెపి నాయకులు వినతి



నిజాంపేట: మార్చ్ 17 (జనం సాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరని హామీలను ప్రజలకు చెప్పి మర్చిపోయిందని బిజెపి నాయకులు విమర్శించారు. నిజాంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిందని, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తుందని ధ్వజమెత్తారు. పంటలు కోత దశలో ఉన్నప్పటికీ రైతు భరోసా రైతులకు ఇచ్చిన దాఖలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్మనమైన శ్రీనివాస్, సర్పంచ్ నరేందర్, బాబు, శ్రీనివాస గౌడ్ తదితరులు ఉన్నారు.

## డిజిటల్‌లో జనాభా గణన

ఏ .డి.అర్థ నారీశ్వర సామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూ మరేషన్ చేయడం ,స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. సి.ఇ.ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. ః

## అకాల వర్షంతో దెబ్బతిన్న జొన్న పంట

న్యాల్ కల్, మార్చ్ 17, (జనం సాక్షి) : అకాల వర్షంతో జొన్న పంట దెబ్బతిన్న సంఘటన మండలంలోని రాఘవపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఆదివారం, సోమవారం రాత్రి కురిసిన మోస్తారు వర్షం, భారీ ఈదురు గాలులతో 1.11ఎకరాల్లో సాగుచేసిన జొన్న పంటకు నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు పార్వతి దాదాపు రూ:30 వేల మేరకు వెచ్చించి సాగుచేసిన పంట కోతదశకు వచ్చిన తరుణంలో కురిసిన అకాల వర్షంతో అధిక నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయారు. దాదాపు10 క్వింటాళ్ల మేర జొన్నపంట దిగుబడి వచ్చేదని, ఈదురు గాలులతో నష్టం వాటిలిందని వాపోయారు. మండల వ్యవసాయ అధికారులు పంటను పరిశీలించి ఆదుకోవాలని బాధిత రైతు పార్వతి తెలిపారు.



# ఆలయాలే లక్ష్యంగా 27 చోట్ల చోరీలు

సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆలయాలను లక్ష్యంగా చేసుకున్నారు. వీరికి శ్రీనివాస్ అనే వ్యక్తి తోడవడంతో ముగ్గురూ ముఠాగా ఏర్పడి రాత్రివేళల్లో ఆటోలో తిరుగుతూ గస్తీ లేకుండా, సీసీ కెమెరాలు లేని ఆలయాలను గుర్తించి రెక్కీ నిర్వహించేవారు. తాళాలు సులభంగా పగులగొట్టగలిగే, ఆభరణాలు ఎక్కువగా ఉన్న ఆలయాలను ముందుగానే గుర్తించి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ ముఠా సుమారు 27 ఆలయాల్లో దొంగతనాలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. బీడీఎల్ భానూర్, శంకర్‌పల్లి, దుండిగల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోనూ వీరిపై పలు కేసులు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. అశోక్‌నగర్ ఆలయ చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఉగాది పండుగకు ముందే స్వామివారి ఆభరణాలను తిరిగి స్వాధీనం చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఇబ్బందులు ఉండకూడదు

కలెక్టర్ సివిల్ సప్లై అధికారులకు కీలక సూచనలు చేశారు.జిల్లాలో గ్యాస్ కొరత ఏ విధంగానూ లేదని, ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం రికవరీని క్రమం తప్పకుండా చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సమయానుకూలంగా బియ్యం వసూలు చేయాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## కలుషిత నీటితో చేపలు మృత్యువాత



చౌటకూర్, మార్చి 17 (జనం సాక్షి): మంజీర నీటిలో చేరిన కలుషిత నీటి వల్ల చేపలు మృతిచెందిన ఘటన మంగళవారం వెండికొల్ గ్రామ సమీపంలో గల మంజీర నదిలో చోటు చేసుకుంది.కలుషిత విష రసాయన పదార్థాలు నీటిలో కలిసి నదిలో చేపలు మృతి చెందాయి. చేపలు మృత్యువాత చెంది నీటిపై తేలాయి. అకారణంగా చేపలు మృతి చెందగా ఇందుకు కారణం అయిన పరిశ్రమల యజమానులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మంజీరా నదికి దగ్గరలో ఉన్న పరిశ్రమల నుంచి వస్తున్న కలుషితనీరు, విష రసాయన పదార్థాలతోనే చేపలు మృతి చెందాయని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు, మత్స్యకార సంఘం సభ్యులు ఆరోపించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించండి

జిల్లా కమిటీ సూచనల మార్కు బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయడం, హైమాస్ట్ లైట్లు, బ్లింకింగ్ లైట్లు, రంబుల్ స్ట్రిప్ ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ దృష్టికి తెచ్చారు. విలియంకొండ వద్ద అనధికారిక యు టర్న్‌ను మూసివేయడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారుల పనితీరును అభినందించారు.అన్ని చర్యలు చేపట్టినప్పటికీ ప్రమాదాలు జరుగుతు న్నాయని వాటికి గల సూక్ష్మ కారణాలను అన్వేషించాలని ఇంజనీర్లను సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత పరమైన అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రస్తుతం పోలీస్ అధికారులు సిఫారసు చేస్తున్న ప్రతిపాదనలను వచ్చే కమిటీ సమావేశం నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.మదనపూర్ వంతెన పనులను వర్షాకాలము ప్రారంభం అయ్యే నాటికి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అధిక లోడు తో ప్రయాణించే ఆటో రిక్షాలు, బైక్‌లపై ముగ్గురు ప్రయాణించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి సైతం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన పలు చర్యల పై సూచనలు చేసారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్. ఖీమ్యా నాయక్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బీ అధికారి దేశ్యా నాయక్, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్, ఆర్డీవో మమత, ఎస్సైలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ కోర్టులో పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

మెదక్, మార్చ్ 17 (జనం సాక్షి): మెదక్ జిల్లా కోర్టులో మొదటి స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్, రెండవ స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయమూర్తి నీలిమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ సర్వీస్ లో, రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసెస్లో ఉద్యోగ విరమణ పొందిన వారు, లేదా రాజీనామా చేసిన వారు అర్హులని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 31-03-2026. మరిన్ని వివరాల కోసం కోర్టులో ఉన్న నోటీస్ బోర్డును పరిశీలించాలన్నారు.

## రైతులు కిసాన్ మేళాలో పాల్గొనాలి : ఏఒ

కొల్చారం, మార్చి 17,(జనం సాక్షి): జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళా కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం తునికిలో నిర్వహించబడు నని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, సమగ్ర కీటక నియంత్రణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాలపై రైతులకు మార్గదర్శనం అందించనున్నారు. కార్యక్రమంలో వివిధ వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు సంబంధిత సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనలు ఏర్పాటు చేయబడును. రైతులు తమ సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారాలు పొందుటకు అవకాశం కల్పించబడుననీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

## సోదర భావానికి ప్రతీక రంజాన్ మాసం



నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట : మార్చ్17( జనం సాక్షి) పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అసురీ మురలి పంతులు ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్రమైన పర్వదినమని, ఈ నెలలో మనుషుల మధ్య ప్రేమ, ఐక్యత, సహన భావాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సౌహార్దాన్ని పెంపొందించడంలో కీలకమని, అన్ని మతాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం మంచి సంప్రదాయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా అందజేత : ఎమ్మెల్యే

పాపన్నపేట, మార్చి 17 (జనంసాక్షి) : మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం జరిగిన ఇఫ్తార్ విందులో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పేద ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే రంజాన్ తోఫా అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,నాయకులు నరేందర్ గౌడ్ గౌడ్,ఖలీమ్,సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న ఉపాధ్యాయురాలు

### ఓయూ కెమిస్ట్రీ విభాగంలో సరితకు డాక్టరేట్

### 2023లో భర్త, 2026లో భార్యకు డాక్టరేట్



చేర్యాల (జనంసాక్షి) మార్చి 17 : ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కొరటికంటి సరిత డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ కె.భాస్కర్ పర్యవేక్షణలో "డిజైన్, సింథసిస్, క్యారెక్టరైజేషన్, మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ న్యూ నైట్రోజన్ బేస్డ్ అజోల్ డెరివేటివ్స్ ఆస్ యాంటీ బాక్టీరియల్ అండ్ యాంటీ క్యాన్సర్ యాక్టివిటీస్" అనే అంశంపై పరిశోధన చేయగా ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో కెమిస్ట్రీ విభాగంలో పరిశోధన చేయగా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు సరిత కు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వారు. ఆమె పీహెచ్‌డీ సాధించడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు. కెమిస్ట్రీ విభాగంలో భార్య పి.హెచ్.డి పట్టా సాధిస్తే భర్త బందారం వెంకటేష్ గౌడ్ అదే ఉస్మానియా యూనివర్సిటీ నుండి 2023 సంవత్సరంలో తత్వ శాస్త్రం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. భార్య భర్తలు ఇద్దరు డాక్టరేట్ అవార్డు పొందడంతో గ్రామానికి గర్వకారణమని రాంపూర్ గ్రామస్థులు హర్షం వెలిబుచ్చారు.వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని విజయ తీరాలకు చేరాలన్నారు. అనంతరం డాక్టరేట్ సాధించిన భార్య భర్తలు సరిత -వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్టపడుతూ చదువును ఇష్టపడుతూ అనుకున్న గమ్యాన్ని సాధించామన్నారు.

## నూతన పద్ధతుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

సెర్ప్ డిపిఎం రమేష్ బాబు

సంగారెడ్డి, మార్చు 17(జనం సాక్షి)
ఆయా గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నూతన పద్ధతుల ద్వారా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సర్ప్ డిపిఎం రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం సదాశివపేట మండలంలోని ఆరూర్ గ్రామంలో నూతన పద్ధతి ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పద్ధతిలో మెటీరియల్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎస్ హెచ్ జి లకు రుణాలు ఇప్పించి జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలనీ డీపీఎం సూచిశీచారు. ఈ కార్యక్రమం లో హోసింగ్ ఎ ఈ రేష్మ , సీసీ అనిత ,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మోనును వంద శాతం అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి17(జనం సాక్షి):జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకం మోను ను కచ్చితంగా వంద శాతం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యం, ఇతర వంట సరకులు పూర్తి స్థాయిలో నాణ్యతతో కూడినవి వినియోగించాలన్నారు.జిల్లా అధికారులతో తీసుకుంటున్న తొలి సమావేశం విద్య పైనే అని.. విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనం మరియు డైట్ ప్లాన్ అమలుపై కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి మంగళ వారం సాయంత్రం ఆయన జిల్లా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ఈ నెల17 నుంచి21లోపు వారికి నోడల్ అధికారులు/మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్ ల పర్యవేక్షణ చేసి,విజిట్ రిపోర్ట్ ను తప్పనిసరిగా గూగుల్ ఫార్మ్ లో నివేదిక పంపించాలని సూచించారు. దీనిని అత్యంత ప్రాధాన్యతగా భావించి కేటాయించిన గడువులోపు విజిట్ లను పూర్తి చేయాలన్నారు. ఇకపై మండలానికి ఒక తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఎస్.ఐ తో కూడిన అధికారుల బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు,ఆ కమిటీ వారం లో రెండుసార్లు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి అక్కడి మౌలిక వసతి సదుపాయాలతో పాటు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు.అంతేకాకుండా ఆయా పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులతో కలిసి వారంలో కచ్చితంగా రెండుసార్లు మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత, రుచిని పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో కొన్ని పాఠశాలలకు ప్రహరీలు సరిగ్గా లేవని, అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రహరీలు లేని పాఠశాలల జాబితా తయారు చేసి ఇవ్వాలన్నారు. వసతి గృహాల లోపలికి ఎవ్వరిని అనుమతించరాదని మరీ ముఖ్యంగా బాలికల వసతి గృహాల లోపలికి ఎవ్వరిని అనుమతించ వద్దని తేల్చి చెప్పారు. అవసరమైతే బాలికల వసతి గృహాల బయట లోపలికి వెళ్లడానికి ఎవరికి అనుమతి లేదనే ఫ్లెక్సీలు పెట్టాలని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్ బీ ఎస్ కే బృందాలు క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఎక్కడెక్కడ శిబిరాలు నిర్వహించారో నివేదిక తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షలను సజావుగా కొనసాగించాలని, పరీక్షా కేంద్రాల లోపలికి ఇన్విజిలేటర్లు ఎవ్వరూ సెల్ ఫోన్లు తీసుకు వెళ్లరాదని,కేంద్రాల్లోకి సెల్ ఫోన్ల అనుమతి లేదన్నారు.అనంతరం ఆయన పలువురు ఎంపీడీవోలు, హెచ్ డబ్ల్యుఓలు, ఎంఈవోలు, ఎంపివో లతో వారి వారి పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల సంఖ్య, అవసరమైన వసతులు, ఇతర సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీఈఓ గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ. రషీద్, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, జీసీడీవో సంగీత, ఏ ఎం వో విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు ఇవ్వాలి

అమరచింత జనం సాక్షి మార్చి 17 మండల కేంద్రంలోని మంగళవారం ఎం పీ డీ ఓ కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. మండల అధ్యక్షులు కె. శంకర్ లు మాట్లాడుతు. మహాత్మా జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పేరు వి బి జి రామ్గా పేరును మార్చుతు కేంద్రం 90%రాష్టం 10%. నిధులను భరించే నిబంధన లను మర్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%. రాష్ట్రశీ 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయం లు తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యాబాట్టరు. అలాగే సంక్రాతి పండగ నుంచి కూలి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్ల సౌకర్యం మంచి నీటిసౌకర్యం లు లేవని ప్రతి గ్రామం లోపంచాయతీ కార్యదర్శి లు తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ ఉన్న ఇక్కడ ఎటు వంటి కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రోజు కూలి 307కాకుండా 800ఇవ్వాలని డీమాండ్ చేశారు ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినా లు కల్పించాలని డీమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిచాలని కోరారు. పని ప్రదేశంలోరోజు కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకేట్ లు అందించాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డీమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పతకం ను బీజేపీ క్రమేన నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ను తున్నదనిఅన్నారు.అనంతరం ఎం పీ ఓ రాజు. ఏ పీ ఓ రఘు పతి రెడ్డి. లకు వినతి పత్రం ఇచ్చారు.

# సంవత్సరాలు గడిచిన, ప్రారంభించని, పంచాయతీ భవనం

**కొత్తగా గెలుపొందిన పాలక వర్గానికి సమస్యలు తెలుపుకునేందుకు గ్రామ పంచాయతీ భవనం ఎక్కడ..**

మహమ్మదాబాద్,మార్చి17 జనంసాక్షి :
మండల పరిధిలోని చౌదరి పల్లి పెద్దతండ సర్పంచ్,పంచాయతీ భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చౌదర్పల్లి పెద్దతండకు గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయింది.బిఆర్ఎస్ హయంలో గ్రామపంచాయతీ భవనం కట్టడం మొదలుపెట్టిన,బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్,శ్రీదేవి మూడు సంవత్సరాలు గడిచిన.కూడా ప్రారంభించలేరు. వారి నిర్లక్ష్యంతోనే,పంచాయతీ భవనం లేక పెద్దతండా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ భవనం లేకపోవడంతో సర్పంచ్,ఎక్కడ కూర్చోవాలో,పాలకవర్గాలు,ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అధికారులు వచ్చిన గ్రామ సభలు ఎక్కడ నిర్వహించాలో అర్థం కాని దుస్థితి పెద్ద తండా గ్రామపంచాయతీలో నెలకొంది. పంచాయతీ భవనాన్ని మీరు ప్రారంభిస్తారా లేదంటే ఓవినతి పత్రం ద్వారా రాసివ్వండి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేమే ప్రారంభించుకుంటాం సర్పంచ్ రాకేష్ పేర్కొన్నారు. ప్రారంభం కానీ పంచాయతీ భవనంలో విచ్చలవిడిగా చెత్త చెదారం మద్యం సీసాలు ఉన్నాయని పెద్దతండా సర్పంచ్ రాకేష్ తెలిపారు.



**పంచాయతీ భవన నిర్మాణ కాంట్రాక్టర్లపై చర్యలుతీసుకోవాలి**



సంవత్సరాలు గడిచిన కానీ ప్రారంభించని గ్రామ పంచాయతీ భవనం, కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యంతో పంచాయతీ భవనం పూర్తి కాలేదు. పంచాయతీ భవనం లేక గ్రామంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడైనా అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి, చౌదర్పల్లి పెద్దతండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.

– పెద్దతండ.గ్రామ సర్పంచ్,రాకేష్



## ముస్లిం సోదరులకు రంజాన్ కిట్ల పంపిణీ

రేవల్లి, మార్చి 18 (జనంసాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. రేవల్లి మండలంలోని మైనార్టీ ప్రజలకు మొత్తం 30 గిఫ్ట్ కేటాయించారు. గ్రామాల వారిగా 1). రేవల్లి 09, 2). తల్పునూర్ 08, 3). నాగపూర్ 07, 4).బండారవిపాకుల 02, 5). శానాయి పల్లి 01, 6). గౌరీదేవిపల్లి 01, 7). కేశంపేట 02. కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రేవల్లి గ్రామ సర్పంచ్ టప్ప రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు, ముస్లిం సోదరులు, రేవల్లి మండల గిర్ధవర్ శంకరయ్య పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన తహసీల్దార్



నర్వ మార్చి 17(జనంసాక్షి): మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్, వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని నిరుపేదలైన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మండల తహశీల్దార్ మల్లారెడ్డి, చేతుల మీదుగా రంజాన్ తోఫా బట్టల పంపిణి చేయడం జరిగింది.ఇ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్,నర్వ సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల మైనారిటీ సోదరులు, లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులు ప్రభుత్వంనికి ధన్యవాదములు తెలిపారు.

## జీతాలు అడుగుతే అరెస్టు చేస్తారా ?

**- టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురుమయ్య**

వీపనగండ్ల మార్చి 18 (జనం సాక్షి )
వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచాలని ధర్నా చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ శాంతియుతంగా జీతాలు పెంచాలని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించి అరెస్టు చేయడం అక్రమమని అన్నారు. ప్రజా పాలన పేరుతో పారిశుద్ధ్య కార్మికులను పట్టించుకోకుండా జీతాలు పెంచడం లేదని అన్నారు. అత్యవసర ధరలు పెరుగుతున్న సమయంలో కార్మికుల జీతాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్

**జిల్లా 108 సేవలను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి17 (జనం సాక్షి): 108/102 అంబులెన్స ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కే రవి మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో జిల్లాలో 108/102 అంబులెన్స్‌లో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ 108, 102 అంబులెన్స సేవలు అత్యుత్తమమైనవని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట 108 జిల్లా ఎగ్జిక్యూటివ్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**- సర్పంచ్ విశ్వనాథం ప్రశంసలు**



లింగాల, మార్చ్ 17 (జనం సాక్షి): ప్రజాపాలనలో భాగంగా లింగాల మండలంలోని కోమటి కుంట గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీను ,వెంకటయ్య,ఉస్సన్,మల్లయ్య కు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ విశ్వనాథం ఆధ్వర్యం వహించగా, ఉప సర్పంచ్ జంగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర అభివృద్ధి పనులను సక్రమంగా నిర్వహిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. సిబ్బంది కృషి వల్ల గ్రామ ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇంకా గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, సమిష్టిగా పని చేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ విశ్వనాథం పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సువర్ణ ,రాములు పరుశరామ్ మరియు జయంత్ రెడ్డి, బాలాపీర్.ఈశ్వరయ్య,కాశీం గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందికి అభినదాలు చెప్పారు

## న్యాల్ కల్ పిహెచ్‌సిలో వైద్య శిబిరం

న్యాల్ కల్, మార్చ్17, (జనం సాక్షి) : న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలు చికిత్సలు నిర్వహించారు. స్థానిక గ్రామానికి చెందిన రోగులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులు, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన బాలికలు అధిక సంఖ్యలో వచ్చి చికిత్సలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రానికి చెందిన సిబ్బంది, స్థానిక విపక్ష పార్టీ నాయకుడు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జేఏసీ పట్టణ మండల కమిటీలు నియామకం

చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ డా. పరమేశ్వర్

చేర్యాల (జనంసాక్షి) మార్చి 17: చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ పట్టణ కన్వీనర్ గా తాడెం వెంకటస్వామి, కో కన్వీనర్ గా బస్వగల్ల రమేష్, చేర్యాల రూరల్ మండల కన్వీనర్ గా బొమ్మగోని అంజయ్య గౌడ్, కో కన్వీనర్ గా అరుట్ల లింగం, మద్దూర్ మండల కన్వీనర్ గా రామడుగు బాలరాజు, కోకన్వీనర్ గా జంగిలి యాదగిరి, కొమురవెల్లి మండల కన్వీనర్ గా పబ్బోజు రాములు చారి, కో కన్వీనర్ గా కుడిక్యాల బాల్ మోహన్, దూల్మిట్ట మండల కన్వీనర్ గా సుందరగిరి భాస్కర్, కో కన్వీనర్లుగా వలబోజు నరసింహ చారి, గుండె ఉదయ్ తదితరులను ఎన్నుకున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య,ఈరి భూమయ్య,కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి తదితరులు ఉన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



వెల్దండ మార్చి 17 (జనంసాక్షి) : వెల్దండ మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఈసం కృష్ణయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మూడు రకాల యూనిట్లు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన షెడ్యూల్ కులాల అభ్యర్థులు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిషరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం)లో ఆన్లైన్ వెబ్సైట్లో ఈనెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అనుబంధం కానీ అభ్యర్థులు జూలై 1వ తేదీ నాటికి 21-50 సంవత్సరాల మధ్య వయసు వారై ఉండాలి. వ్యవసాయ అనుబంధ పథకం కొరకు దరఖాస్తు చేయు అభ్యర్థులు.. జూలై 1వ తేదీ నాటికి 21-60 సంవత్సరాల మధ్య వయసు వారు అర్హులని తెలిపారు. స్వయం ఉపాధి రంగం ట్రైనింగ్ కొరకు 18-45 మధ్య వయసు వారై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, వికలాంగుల అయితే సదరం సర్టిఫికెట్, పాస్ ఫోటోలు జత చేయాలన్నారు.మండలానికి టూవీలర్ 06 యూనిట్లు (90 శాతం సబ్సిడీ), త్రీ వీలర్ 03 యూనిట్లు (70 శాతం సబ్సిడీ) ఉన్నాయని తెలిపారు. ఇతర నియమ నిబంధనలు ఉంటాయని కూడా చెప్పారు.



## పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్

నాగర్ కర్నూల్, మార్చి 17 (జనంసాక్షి):
గత రెండు నెలలుగా ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు మాత్రం డబ్బులు రావడంలేదని దీంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం లింగసానిపల్లి వెంకటాపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేసిన పనికి కూలి రాకపోవడంతో పండగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే కనీస కూలి 307 రూపాయలను నిర్ణయించి ఉపాధి హామీ కూలీలకు అదనంగా చెల్లించాల్సిన ఏ ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని అన్నారు. పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని టెంటు వేయాలని మెడికల్ కిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు శ్రీశైలం, మహేష్, వెంకటమ్మ, నాగేష్, రాములు, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్**



నాగర్ కర్నూల్, మార్చి 17 (జనంసాక్షి):
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్ లో మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మరియు ముస్లిం ఉద్యోగస్తులకు ఇఫ్తార్ విందును ఇచ్చినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగ మిత్రులు సోదరులు పవిత్రంగా ఉంటారని, ఈ మాసంలో ఒకరోజు వారికి ఇఫ్తార్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొట్ర బాలాజీ, చెన్నకేశవులు, పి.కళ్యాణ్ కృష్ణారావు,జ.కే.వెంకటేష్, శ్రావణ్, కరిముల్లా, రహీం అహ్మద్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం ఉద్యోగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



, చిన్నశంకరంపేట మార్చ్ 17 ( జనం సాక్షి) చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ కేసుల్లో ఉన్న వాహనాల వివరాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిధిలో అనుమానితులు,పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై నిరంతర సమీక్ష చేసి, సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు డయల్--100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.